ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 16 ఏప్రిల్, 2024 | పేజీలు : 07



## ఎసిబికి చిక్కిన డిపో మేనేజర్

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని స్థానిక మన్విత హోటల్‌లో సోమవారం డబ్బులు తీసుకుంటూ టిఎస్ ఆర్టీసి డిపో మేనేజర్ ఏసీబికి చిక్కాడు. వివరాలలోకి వెళితే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డిపోకు చెందిన డ్రైవర్ తాడికొండ రవిందర్‌కు ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీకాంత్ చార్జీ మెమో ఇచ్చాడు. ఆ చార్జీ మెమో ఎత్తి వేయడానికి గానూ రూ.30 వేలు డిమండ్ చేశాడు. రూ. 10వేలు ఇచ్చినప్పటికీ మిగతా డబ్బుల కోసం డిమాండ్ చేయగా విసుగు చెందిన డ్రైవర్ తాడికొండ రవిందర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.దీంతో సోమవారం మిగిలిన రూ.20 వేలను ఎల్కతుర్తిలోని హోటల్‌లో తీసుకుంటుండగా హుజురాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీకాంత్ ను ఏసీబీ అధికారులు ఏసీబి డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.



# హన్మకొండ జిల్లాలో 42.7డిగ్రీల ఉష్ణోగ్రత

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** జిల్లాలో ఎండలు దంచి కొడుతున్నాయి. వేసవి తీవ్రతతో జిల్లా అంతటా నిప్పుల కొలిమిలా మారింది. ఉదయం నుండే భానుడు ఉగ్ర రూపం దాల్చుతుండడంతో రికార్థు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మండుతున్న ఎండలతో జనం బయటికి రావాలంటేనే భయపడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గడిచిన రెండు వారాలుగా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. జిల్లాలో సోమవారం పలు చోట్ల 42.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. మహబూబాబాద్ జిల్లా మరిపెడలో, హన్మకొండ,భూపాలపల్లి, జనగామలలో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. వేసవి తీవ్రత పెరగడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఎండలు మరింత ముదిరే అవకాశం ఉండడంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఏప్రిల్ నెలలోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే మే నెలలో పరిస్థితి ఏంటని ప్రజలు ఆందోలన చెందుతున్నారు. ఉదయం 7 గంటల నుండే భానుడి ప్రతాపం కనిపిస్తుండడంతో బయటికి పనులకు వెళ్లే వారు, వ్యవసాయదారులు 11 గంటల వరకే తిరిగి ఇంటి ముఖం పడుతున్నారు. మరోవైపు గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేసే కూళీలు, భవన నిర్మాణ కార్మికులు



ఎండలకు విలవిలలాడుతున్నారు. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు కొనసాగుతుండగా ఆయా చోట్ల కనీస సౌకర్యాలు లేక కూళీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే వేసవి ఎండల తీవ్రత కారణంగా ప్రతీ ఒక్కరూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వేసవి కాలం ప్రారంభమై ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున ముందు జాగ్రత్తగా గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనిచేసే ప్రదేశాల్లో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు అత్యవసరమైతే తప్పా బయటకు రాకూడదని, ఒక వేళ బయకు వచ్చినా తప్పనిసరిగా గొడుగు, టోపీ లేదా కండువా ధరించే విధంగా అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు.   పనిచేసే ప్రదేశంలో టెంట్, నీటి వసతి తప్పనిసరిగా కల్పించాలి. హరితహారం మొక్కలకు, నర్సరీల్లో రెగ్యులర్‌గా వాటరింగ్ చేయాలన్నారు. డివిజనల్ స్థాయి సమావేశాల్లో సూచించినట్లు వాటరింగ్ షెడ్యూల్ ప్రకారం తప్పనిసరిగా మొక్కలకు నీరు అందించాలని, గ్రామపంచాయతీ పరిధిలో ఎవరికైనా వడదెబ్బ తగిలినట్టు తెలిస్తే వెంటనే సమీపంలోని వైద్య కేంద్రం నుంచి సాయం అందేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత సమాచారాన్ని పై అధికారులకు అందించాలని ఆదేశించారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి



### కలెక్టర్ క్రాంతి వల్లూరి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** జిల్లాలోని ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం హత్నూర మండలం చిక్ మద్దూరు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఒక లక్ష 940 ఎకరాలలో వరి సాగు చేసారని 1 లక్ష 96 వేల 519 మెట్రిక్ టన్నుల దాన్యం లక్ష్యమని తెలిపారు. జిల్లాలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎక్కువగా వస్తుందని ఇప్పటికే ఆ దిశగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రైతులు ఆదైర్య పడవద్దని ప్రతి చివరిగింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. అన్ని కేంద్రాలలో ఇప్పటికే మండల స్థాయి అధికారులు అలాగే ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. దాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబందిత రైతు వివవరాలు టాబ్ ఎంట్రీలలో నమోదు చేస తదుపరి బ్యాగింగ్ చేసిన రైస్ మిల్లులకు సత్వరమే పంపించాలని సూచించారు. మిల్లర్లు దాన్యం లోడ్ వెంటనే దిగుమతి చేసుకోవాలని ఇబ్బందులుకల్గించవద్దని అలాగే అన్ని కేంద్రాల్లో రైతులు తెచ్చె దాన్యం తేమ శాతం 17కు మించకుండా ఉండేలా చూడాలని అన్నారు. చిక్ మద్దూరు దాన్యం కొనుగోలు కేంద్రం లోని దాన్యం తేశాతం పరిశీలించారు. అదే విధంగా రైతులు నేరుగా మిల్లర్లకు దాన్యం అమ్మిన మద్దతు దర వచ్చేలా కృషి చేస్తామని అలాగే దళారుల నుండి రైతులకు ఇబ్బంది ఉంటే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మొత్తంగా 211 ప్రారంభమయ్యాయి అని అన్నారు. టార్పిరిన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మెయిచర్ మిషన్లు 294 వెయింగ్ మిషన్లు , 304 ప్యాడీ క్లీనర్లు 225 ఏర్పాటు చేశామన్నారు. రైతులకు సకాలంలో నగదు అందేటట్లు చూడాలన్నారు. రైతుల నుంచి ఎటువంటి పిర్యాదులు అందకుండదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాదురి(   రెవెన్యూ) ట్రైనింగ్ కలెక్టర్ IESSD మనోజ్ వ్యవసాయ శాఖ జెడీ నర్సింహారావు , డిఎస్ఓ వనజాత , డిఎం సిఏ కొండలరావు, డిఆర్‌డిఓ పిడి జ్యోతి తహసీల్దార్ షెక్ హసీన్ ఐకెపి సిబ్బంది సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్- 1 పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** టిఎస్‌పిఎస్‌సి ద్వారా జూన్ లో నిర్వహించే గ్రూప్1 పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యు) ఎం.డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి టి.ఎస్.పి.ఎస్.సి గ్రూప్1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా గ్రూప్1 పరీక్షలకు ఏర్పాట్లను చేపట్టాలని అన్ని మౌలిక సదుపాయాలను కలిగి ఉన్న ప్రామాణిక పరీక్షా కేంద్రాలను గుర్తించాలని, అధికారులు ప్రతీ సెంటర్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఫ్లయింగ్ స్క్వాడ్ తహశీల్దార్ లేదా సమాన క్యాడర్ గా  సీనియర్ జిల్లా అధికారులను డిపార్ట్‌మెంటల్ అధికారులుగా నియమించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రాంతీయ కేంద్రానికి స్ట్రాంగ్ రూమ్‌ల నిర్వహణ, పరీక్షా మెటీరియల్ యొక్క రవాణా/పంపిణీ లో పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ ఉత్తర్వుల జారీచేయాలని, పరీక్ష రోజున 3 కి.మీ.ల రెడియస్ లో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్‌లను మూసివేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ఇంటర్మీడియేట్ అధికారి సత్యనారాయణ, ఆర్టీసి డిపో మేనేజర్ శివప్రసాద్, డి.ఈ.ఓ రామారావు, డి.ఎం.హెచ్.ఓ కళావతి బాయి, మహబూబాబాద్, తొర్రూరు ఎం.ఆర్.ఓ లు, పోస్టల్ అధికారులు, ఎలక్ట్రిసిటీ అధికారులు,పరీక్షల విభాగం సూపరింటెండెంట్ భద్రకాళీ, అనురాద, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# హిందూ మతోన్మాద బిజెపి పార్టీని ఓడించండి




ప్రజాపక్షం/వరంగల్‌టౌన్: హిందూ మతోన్మాద గుండాలచే హత్య చేయబడ్డ కామ్రేడ్ జార్జి రెడ్డి 52వ వర్ధంతి, రత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సభను ఆదివారం రాత్రి 7 గంటలకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు పూర్వ విద్యార్థులు, వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ఖిలా వరంగల్ పడమరకోట చమన్ సెంటర్లో పిడిఎస్‌యు వరంగల్ ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగింది. సందర్భంగా పూర్వ విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలతో చమన్ సెంటర్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇరువురికి నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పిడిఎస్ యు పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అయిన తీగల జీవన్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బండి కోటేశ్వరరావు హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడారు. దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ మోడీ ప్రభుత్వం దళితులు మైనార్టీలు ఆదివాసులపై దాడులు జరుపుతు హత్యాకాండ అణచివేతను కొనసాగిస్తుందని వారు అన్నారు. 52 సంవత్సరాల క్రితం ప్రగతిశీల ఉద్యమ నేత జార్జి రెడ్డిని ఉస్మానియా యూనివర్సిటీలో హత్య చేశారని నేడు అదే దారిలో అనేకమంది ప్రజాసామికవాదులను హత్య చేశారని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చెప్పినట్లుగా ప్రజాస్వామ్య వ్యవస్థను రాజ్యాంగాన్ని కాపాడుకొనుటకు జరుగు విశాల ఉద్యమాల్లో పాల్గొనాలని రాబోవు పార్లమెంటరీ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రమేష్ బొడ్డు, కుమార్ స్వామి, జి వెంకటేశ్వర్లు, బైరబోయిన ఐలయ్య, కేడల ప్రసాద్, హరిబాబు, ఇనుములకృష్ణ, మోహన్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి బిజెపిని గెలిపిద్దాం



ప్రజాపక్షం/కొహెడ: సిద్దిపేట జిల్లా కొహెడ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం మరోసారి బీజేపీ గెలిపిందామన్ని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోదీ చేసిన అభివృద్ధి పనులను గురించి తెలియజేస్తూ, మరోసారి బీజేపీ పార్టీని గెలిపించాలని, మోదీని గెలిపించాలంటే కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సందీప్, గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్, సతీష్, రామచంద్ర రెడ్డి, సాగర్, వేణు, శ్రీకాంత్, సుమన్, పవన్‌రెడ్డి, అనిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడవ రోజుకు చేరుకున్న వసంత నవరాత్రులు



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్దిగాంచిన భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్రులు సోమవారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఏడవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపబడిన పిమ్మట కల్పోక్త ప్రకారంగా నవరాత్ర ఉత్సవాంగ జపమోర్చనాభిషేకములు నిర్వర్తించి అనంతరం అమ్మవారికి లిల్లీ పూలతో లక్ష పుష్పార్చన జరిపారు. అమ్మవారికి విశేష భోగములతో మహా నివేదన సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఈ రోజు సప్తమి, సప్తమి తిథికి అధిదేవత సూర్యుడు, సోమవారం అనేక మంది భక్తులు భద్రకాళి అమ్మవారిని దర్శించి మొక్కులు సమర్పించుకున్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



ప్రజాపక్షం/అల్లాదుర్గం : మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో వెలిసిన పెద్దమ్మ దేవత భక్తుల కొంగు బంగారం, కోరిన కోరికలు తీర్చే ఆ దేవత మూర్తి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం వేద పండితుల చేత అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ, శిఖర, ప్రాణ ప్రతిష్ఠ, మహ పూర్ణహోతి తదితర కార్యక్రమాలు వేద పండితులు ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాంపూర్ గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల, వివిధ మండలాల ప్రజలు, భక్తులు, వందల సంఖ్యలో తరలి వచ్చి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు తిలకించారు. అమ్మవారిని వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ సురేష్ శెట్కార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేషారెడ్డి, ఎంపిటిసి విట్టల్ రెడ్డి, నాయకులు లక్ష్మయ్య, రఘురాం రెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్, అభిలాష్ రెడ్డి పిఏసిఎస్, డైరెక్టర్ రఘు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలంలో పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి



ప్రజాపక్షం/కొల్చారం: సోమవారం నుండి ఒక టవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, మండల విద్యాధికారి నీలకంఠం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొల్చారం, ప్రాథమిక పాఠశాల కొల్చారం, లేక్ వ్యూ ప్రైవేట్ పాఠశాల కొల్చారం, సీతారాం తండా, రంగంపేట ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. తరగతి గదులను సందర్శించి పరీక్షల నిర్వహణ పరిశీలించడం జరిగింది. విద్యార్థుల హాజరు గురించి ఉపాధ్యాయులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్, ఎంఈఓ నీలకంతం మాట్లాడుతూ, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు తాగు నీరు అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## ధాన్యం రైతుల ఆందోళన...బస్తాలకు నిప్పు



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం రైతులు ఆందోళన చేశారు. ప్రభుత్వం, వ్యాపారులు కొనుగోలు చేయడం లేదంటూ మార్కెట్ కార్యాలయం ముందు ఖాళీ బస్తాలను తగలబెట్టారు. ధర తగ్గిస్తే ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. అధికారులు వ్యాపారులతో చర్చలు జరిపి చివరకు సాయంత్రం కొనుగోళ్లు ప్రారంభించారు. జనగామ వ్యవసాయ మార్కెట్లో గత వారం రోజులుగా ధాన్యం గొడవ జరుగుతుంది. ధర తగ్గించి కొనుగోలు చేసిన వ్యాపారులపై అధికారులు కేసులు నమోదుచేశారు. మార్కెట్ కార్యదర్శిని సైతం సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో వ్యాపారులతో అధికారులు చర్చలు జరుపగా పలుమార్లు విఫలమయ్యాయి. ఆదివారం వరకు సెలవుదినం కావడంతో రైతులు సైతం ఓపికతో ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం వరకు కొనుగోళ్లు జరుపకపోవడంతో సుమారు 33వేల బస్తాల ధాన్యం మార్కెట్లో నిలిచిపోవడంతో రైతులు ఆందోళన చేశారు. వ్యాపారులు తాము ధర పెంచి కొనేది లేదని తేల్చి చెప్పిన నేపథ్యంలో ఆగ్రహానికి గురైన రైతులు ఖాళీ బస్తాలను తగలబెట్టారు. తదనంతరం అధికారులు వ్యాపారులతో చర్చలు జరిపి సాయంత్రం కొనుగోళ్లు ప్రారంభించారు.

## రాములోరి కల్యాణానికి సింగపురం ఇందిరకు ఆహ్వానం



ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట గ్రామంలోని కోదండ రామస్వామి దేవస్థానం, జీడికంటి రామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈనెల 17న బుధవారం జరిగే శ్రీరాముని కళ్యాణంలో పాల్గొనాల్సిందిగా నవాబుపేట, జీడికల్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో స్టేషన్‌ఘనపూర్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిరని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీశ్‌రెడ్డి, మండల ఇంచార్జి బూడిద సదానందం, జీడికల్ దేవస్థాన చైర్మన్ ఏలె మూర్తి, రమేష్, రాజు, తదితర కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీతారాంనాయక్ గెలుపుకు బిజెపి ఇంటింటి ప్రచారం



ప్రజాపక్షం/నెక్కొండ: మానుకోట బిజెపి పార్లమెంట్ సభ్యుడిగా ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్‌ను గెలిపించాలంటు నెక్కొండ మండల కేంద్రంలో సోమవారం భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షుడు సుంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు అంబాల రాంగోపాల్‌ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో కాకుండా ప్రపంచ దేశాల్లో భారతీయుడు గర్వంగా తల ఎత్తుకునేలా మోడీ పరిపాలనతోనే వచ్చిందని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో పేదవాడికి ఉచితంగా ప్రతి నెల రేషన్ బియ్యం ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వమని, వైకుంఠధామాలు, క్రీడా మైదానాలు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరిగాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం సంపత్, శ్రీరంగం శ్రీనివాస్, అనిల్, సందీప్, పులి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామస్వామి కల్యాణ ప్రత్యక్ష ప్రసారానికి అనుమతి ఇవ్వాలి


ప్రజాపక్షం/ఖిలా వరంగల్: ఏప్రిల్ 17న శ్రీరామనవమి సందర్భంగా భద్రాచల సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కోరారు. ఇప్పటికే కళ్యాణ మహోత్సవ ప్రత్యక్ష ప్రసారాలకు ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా అనుమతి నిరాకరించినందుకు మంత్రి సురేఖ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌కు లేఖ రాసారు. కుల, మతాలకు అతీతంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తులు వీక్షించాలనుకునే కళ్యాణ మహోత్సవ ప్రత్యక్ష ప్రసారాలను ఎన్నికల కోడ్ నుండి మినహాయించాలని కోరారు. భద్రాచలం సీతారాముల దేవస్థానం ప్రాశస్త్యం, ఆచార సాంప్రదాయాలు, భక్తుల నమ్మకాలు, కళ్యాణ మహోత్సవం సందర్భంగా దాదాపు 40 ఏళ్ల నుండి సాగుతున్న ప్రత్యక్ష ప్రసారాలు మొదలైన అంశాలను మంత్రి సురేఖ లేఖలో ప్రస్తావించారు.

## వాహనాల తనిఖీలో లక్షరూపాయల పట్టివేత



ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి : సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం రాత్రి చేపట్టిన ఆకస్మిక తనిఖీలో ఏలాంటి ఆధారాలు లేకుండ లక్ష రూపాయలను తరలిస్తుంగా సీజ్ చేసినట్లు సిద్దిపేట వన్‌టౌన్ సిఐ లక్ష్మి బాబు తెలిపారు. జిల్లా కేంద్రంలో కాంటీట్ చౌరస్తాలో పోలీసు సిబ్బందితో కలసి అకస్మాత్తుగా వాహనాలను తనిఖీలు చేస్తున్న క్రమంలో ఏలాంటి ఆధారాలు లేకుండ కారులో లక్ష రూపాయలను తరలిస్తున్న ప్రభాకర్ రెడ్డి నగదును సీజ్ చేసినట్లు సిఐ లక్ష్మి బాబు తెలిపారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ లోకసభ ఎన్నికలు ఎన్నికల కోడ్ ఉన్నందున 50 వేలకంటే ఎక్కువ డబ్బులు తీసుకోవద్దు అన్నారు. 50 వేలకంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లితే వాటికి సంబంధించిన ఆధారాలు, పత్రాలను చూపించాలన్నారు.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ




ప్రజాపక్షం/రాయపర్తి: పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని జేతురాం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు హుస్సేన్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈ రెడ్డి నర్సింహా రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు నేతవత్ వీరు, టౌన్ అధ్యక్షులు రమేష్, విజయ్ నాయక్, మహముద్, ఆఫ్రోజ్, భిక్షపతి, భాస్కర్, రెడ్డి, యాకుబ్, వీరన్న, ఉస్మాన్, ఎండి. ఫరోజ్, రామ కృష్ణ, వినీత్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

**ప్రజాపక్షం/నెక్కొండః** విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి చదువులతో పాటు ఆరోగ్యంపైన శ్రద్ధ చూపాలని నర్సంపేట డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండలంలోని పెద్ద కొరుపోల్ గ్రామంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకులంలో ఆర్‌బిఎస్‌కె వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిధిగా డిప్యూటీ డిఎంహెచ్ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారని అన్నారు. ఇందుకోసం పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పాలు, ఆకుకూరలు, పండ్లు తీసుకుంటు నిద్ర సరిపడా పోవాలని అది ఎంతో ముఖ్యమన్నారు. అంతేకాక ఫోన్లు, టివిలు అధికంగా చూడడం వలన దృష్టిలోపాలు వస్తాయన్నారు. ప్రాథమిక దశలోనే దృష్టి లోపాలను గుర్తించి నివారించాలన్నారు. ఇందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. కాగా 129 మంది విద్యార్థులను పరీక్షించగా ఏడుగురు విద్యార్థులు దృష్టి లోపంతో ఉన్నట్లు గుర్తించామన్నారు. వారిని వరంగల్‌లోని ప్రాతీయ నేత్ర వైద్యశాలకు పంపడం జరుగుతుందన్నారు. అనంతరం డిప్యూ డిఎంహెచ్ఓ గ్రామంలో ఉన్నటువంటి ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ సుధా, డాక్టర్ రామ్‌చరణ్, డాక్టర్ స్వర్ణలత, సిబ్బంది కరుణ, జూలేఖ, శోభన్, స్మిత, సమ్మక్క, గురుకులం స్పెషల్ ఆఫీసర్ రజిత, ఆశా కార్యకర్త జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



## ఫార్మసిస్టు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడి గాభానోత్ శ్రీను



**ప్రజాపక్షం/కేసముద్రం:** బొడ మంచ్య తండాకు చెందిన బానోతు శ్రీను తండ్రి హేమ్లను ఫార్మసిస్ట్ కేసముద్రం మండల అధ్యక్షునిగా ఎన్నిక చేసి నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బత్తిని సత్యనారాయణ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా నియమించబడిన ఫార్మసిస్టు సంక్షేమ మండల అధ్యక్షుడు బానోతు శ్రీను ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ఫార్మసిస్టుల్లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగ సంక్షేమానికి పాల్పడుతానని, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కృషి చేస్తానని, ఫార్మసిస్టు చట్టాల అమలకు రిజిస్టర్ ఫార్మసిస్టుల హక్కులు, ప్రజా ఆరోగ్య రక్షణకు తోడ్పాటుకు కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ సందర్భంగా తనను ఫార్మసిస్టు సంక్షేమ సంఘానికి మండలాధ్యక్షుడుగా నియమించి నటు వంటి రాష్ట్ర ఫార్మసిస్టుల కు కృతజ్ఞతలు తెలిపారు.

## కుంచెతో మరో ప్రపంచాన్ని సృష్టించేవాడే కళాకారుడు



**ప్రజాపక్షం/నెక్కొండః** ఆనాటి రాజుల కాలం నుండి నేటి ఆధునిక ప్రపంచం వరకు కుంచెతో వ్యక్తుల ప్రతిబింబాలను చిత్రీకరించి రంగుల ప్రపంచాన్ని సృష్టించి అందులో విహరించేవాడే కళాకారుడని ప్రపంచ ఆర్ట్స్ డే సందర్భంగా నెక్కొండలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్టిస్ట్ కాలువచర్ల రఘు, ఈదునూరి సాయి కృష్ణలు అన్నారు. కుంచెతో మేము వేసే చిత్రాలు, అన్ని మతాల వారు పూజించే దేవుళ్ళ విగ్రహాలను ఆ విగ్రహాల నుండి తేజస్సు ఉట్టిపడేలా తీర్చి దిద్దే కుంచె మాధవి మా కుంచె మేము అన్ని మతాల దేవుళ్లను మా ఉంచేతో మేము స్పర్శిస్తామని ఇది ఒక వరముగా మేము భావిస్తున్నామని వారన్నారు. వ్యాపారాల ప్రకటనలు, రాజకీయ పార్టీల గుర్తుల ప్రకటనలతో వారి జీవితాలు ఒక వెలుగు వెలుగుతాయి కానీ కళాకారులమైన మమ్మల్ని ఏ ప్రభుత్వాలు, ఏ ప్రజా ప్రతినిధి, ఏ అధికారి పట్టించుకోకుండా ఎలాంటి ప్రోత్సాహం చేయూత, ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయి. కానీ కుంచెను నమ్ముకున్న మాకు ఆ కుంచే జీవనాధారం అవుతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## రెడ్‌క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ మొబైల్ మెడికేర్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. హనుమకొండ ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీ ఛైర్మన్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి వైద్య శిబిరానికి సహకారం అందించారు. ఈ వైద్య శిబిరంలో వృద్ధులకు బిపి, షుగర్, రక్త పరీక్ష వంటి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. ఈ సందర్భంగా సోసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ వికలాంగుల సాధికారత విభాగం, సీనియర్ సిటిజన్స్, కేంద్ర ప్రభుత్వ సహకారంతో 60ఏండ్లు పైబడిన వృద్ధులకు సంచార వైద్యశాల సేవలు అందిస్తున్నామన్నారు. ప్రతినెల గ్రామంలో క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తామని వృద్ధులు వినియోగించుకోవాలని కోరారు. ఆరోగ్య శిబిరంలో 134మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, రెడ్ క్రాస్ డాక్టర్లు డా. టి. మదన్ మోహన్ రావు, డా. మహమ్మద్ మసూద్, మురళి, నేతుల మోహన్, రమేష్, రవీందర్, శ్రీకాంత్,అనిల్, సుమన్ పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/గీసుకొండ:** మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో సోమవారం బొడ్రాయి ప్రతిష్టాపన ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఉదయం వేళ గ్రామదేవతలు శ్రీదేవి, భూదేవి సమేత నాభి శిల విగ్రహాలను గ్రామ మహిళలు జలాభిషేకం నిర్వహించారు. గ్రామ పురోహితుడు దూపం మఠం రాజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ బోడకుంట్ల ప్రకాష్, గ్రామస్థులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి వడ్డెపల్లి రమేశ్, ఎంపీఓ ఆడెపు ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి సునీత, గ్రామస్థులు నరిశెట్టి నరేందర్, వేల్పుల సురేష్, మర్రి రాజలింగం, గుండెబోయిన కుమారస్వామి, దూపటి యుగంధర్, అర్షం యాకయ్య, గటికె నాగరాజు, బిల్ల బిక్షపతి, జూలూరి రాజు, దూలం రజనీకాంత్, తిప్పని శ్రీశైలం, పత్తిపాక లింగమూర్తి, బోడకుంట్ల కరుణాకర్, మర్రి కుమారస్వామి, బిల్ల మహేష్, సట్ల శ్రీనివాస్, లక్క రాములు, మర్రి రాజు, నమిండ్ల పరంజ్యోతి, రాములు, సంగినేని కర్ణాకర్, రాజన్‌బాబు, మర్రి రాజు, లవకుమార్, మహ్మద్ రఫీ, ముత్తయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లిప్రతినిధి:** నరేంద్ర మోడీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, దేశాభివృద్ధి బిజెపితోనే బిజెపి సాధ్యమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కాసింపల్లి సెగ్గంపల్లి జంగేడు పకీరు గడ్డ కాలనీలలో వరంగల్ ఎంపీ ఎన్నికల ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నం పల్లి పాపన్న హాజరై మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా మొన్నటికి మొన్న అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేకమైనటువంటి హామీలు ఇచ్చి మరి ఏ ఒక్కటి కూడా నెరవేర్చకుండా మహిళలకు 2500 రూపాయలు ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు ఏ మహిళ కూడా ఇవ్వలేదని అన్నారు. డిసెంబర్ 9వ తారీకు రైతులకు ఏకకాలం లో రెండు లక్షల రుణమాఫీ చేస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రేవంత్ రెడ్డి మరి ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు కూడా రుణమాఫీ చేయలేదని వారన్నారు. తెలంగాణ ప్రజల అనేకమైనటువంటి సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నటువంటి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి మల్ల నరేంద్ర మోడీ దేశంలో 400 ఎంపీ సీట్లకు పైగా గెలిచి దేశ ప్రజలందరికీ ప్రతి సంక్షేమ పథకం అందే విధంగా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు దొంగల రాజేందర్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వేషాల సత్యవతి, అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి, జోరు కృష్ణ, కాంత్, బూతు అధ్యక్షులు రాజు, అనిల్, గుణ తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు



**ప్రజాపక్షం/కేసముద్రం:** ప్రత్యేక అధికారి కోట కనకయ్య చౌక దుకాణాల సందర్శన స్థానిక గ్రామపంచాయతీ తాళ్ళ పూస పల్లిలో ఫ్రీ ఫయిర్ షాప్ (చౌక ధరల దుకాణాన్ని) సందర్శించారు. జిల్లా అధికారుల ఆదేశాలతో గ్రామంలో ఉన్న చౌక ధరల దుకాణంలో ఏ విధంగా పంపిణీ జరుగుతుందో పరిశీలించడం, రికార్డుల వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూసపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా కోట కనకయ్య, గ్రామ కార్యదర్శి కోలా దర్గయ్య పాల్గొన్నారు. తదనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో మెడికల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ స్పందన, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ వ్యాన్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రైవేట్ స్కూల్ అండ్ కళాశాల డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ట్రాస్మా జిల్లా అధ్యక్షులు సాంబయ్య కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాసారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవర్స్ సరైన వేతనాలు, ఆరోగ్యపరంగా ఈఎస్ఐ, ఈపీఎఫ్, పిల్లలకి ఉచిత విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రవేట్ స్కూల్స్ కళాశాల వ్యాన్ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు ప్రదీప్, శ్రీనివాస్ మహేష్, రవీందర్ పాల్గొన్నారు.

## వల్లెంకుంట గ్రామాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**ప్రజాపక్షం/మల్హర్:** భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని వల్లెంకుంట గ్రామాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సందర్శించి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం పై ఆకస్మిత తనిఖీలు చేపట్టారు. త్రాగునీటి సమస్యలు రాకుండా ప్రతి ఇంటికి సురక్షిత మంచి నీరు అందించాలని మంచినీటి సరఫరా పై తెలంగాణ ప్రభుత్వం సూచించిన ఏడు రిజిస్టర్లను తనిఖీ చేసి ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా అందరికీ మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీవో విక్రమ్, పంచాయతీ కార్యదర్శి, నరేష్,సిబ్బందిలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి శ్రీజ, సిహెచ్ మహేందర్‌జిలతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి ప్రజలు ఇచ్చిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 11 దరఖాస్తులు రాగా ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు పరిష్కరణ నిమిత్తం సిఫారసు చేశారు. ప్రజల నుండి వారం వారం స్వీకరించిన దరకాస్తులను పరిష్కరించేందుకు వీలుకాని పక్షంలో దరఖాస్తుదారునకు అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ ప్రజావాణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కె సత్యపాల్‌రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ సంతకాలు చేస్తే కేసులే: సిఐ హరికృష్ణ



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఒక ఇంటి యాజమాన్య ధ్రువీకరణ పత్రంను నకిలీది సృష్టించి ఆర్థికంగా లబ్ధిపొందాలనే ఉద్దేశ్యంతో అట్టి నకిలీ ఇంటి యాజమాన్య ధ్రువీకరణ పత్రం పై పంచాయతీ సెక్రటరీ యొక్క సంతకాన్ని ఫోర్జరీ చేశారని, శనిగరం గ్రామ పంచాయతీ కార్యదర్శి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు. ఆ కేసులో నిందితులు శనిగరం గ్రామానికి చెందిన బండి పరమేశ్వర్, బత్తివానిపల్లి కి(గోపాల్‌పూర్) చెందిన సంఘ నవీన్, హన్మకొండ జిల్లా ఐనవోలుకు చెందిన గూడ రాజేష్ అనే ముగ్గురు వ్యక్తులను ఆదివారం అరెస్టు చేసి వారి నుండి ఆ యాజమాన్య ధ్రువీకరణ పత్రం సృష్టించడానికి ఉపయోగించిన లాప్‌టాప్ ను సీజ్ చేసి వారిని నాలుగవ అదనపు మొదటి తరగతి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... చట్టానికి వ్యతిరేకంగా ఇలాంటి ఫోర్జరీ సంతకాలు చేస్తూ చట్ట వ్యతిరేక చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్ట పరంగా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## నీరు అందించాలని నిరసన వ్యక్తం చేస్తున్న ఐనవోలు ప్రజలు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలో మంచి నీటి సమస్య తీర్చాలని పలుమార్లు అధికారులకు వినతి పత్రం అందించిన తమ సమస్యలు పట్టించుకోవడం లేదంటూ సోమవారం. ఐనవోలు మండలం లోని పదవ వార్డులో యాదవ కులస్తులు నిరసన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల కాలం నుండి తమ వార్డులో ఉన్న బోరింగ్ పని చేయడం లేదంటూ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నీరు సరిగా అందటం లేదంటూ తమ గోడు వెళ్లబుచ్చుకుంటున్నారు. తాము ఎన్నుకున్న నాయకులు, గ్రామంలో పనిచేస్తున్న అధికారులు ఎవరు తమ సమస్యలు పట్టించు కోవడం లేదంటున్నారు. ఈ నిరసనలో జిఎంపిఎస్ గొర్రెల మేకల పెంపకార్ల సంఘం నల్లబెట్టు చిన్నరాజు, ఉడుత కేతమ్మ, రామక్కా, ఎల్లమ్మ, తదితరులున్నారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**ప్రజాపక్షం/జఫర్గడ్:** జఫర్గడ్ మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పది రోజులు అయినా ఇంతవరకు ప్రారంభించలేదని వెంటనే ప్రారంభించి ధాన్యాన్ని రైస్ మిల్లులకు పంపించాలని సూచించారు. తేమ లేకుండా ధాన్యాన్ని అరబోయాలని తెలిపారు. రైతుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ అనిల్, ఏఈఓ అనిత పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/కమలాపూర్ :** మండలంలోని శ్రీరాములపల్లి గ్రామ శివారులో జరుగుతున్న వందరోజుల పనిలో భాగంగా పనులను కమలాపూర్ ఎంపిడివో బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ.... కూలీలు ప్రభుత్వం కల్పించే 100 రోజుల పని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధించిన వారు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపివో రమేష్, ఉపాధీ హామీ సిబ్బంది కూలీలు పాల్గొన్నారు.

# వెంకట్ రామ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలుపించుకుందాం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మెదక్ ఎంపీగా వెంకట్ రామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్‌పేటలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి స్వగృహంలో నిర్వహించిన బీఆర్ఎస్ పాపన్నపేట మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ బి ఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సీట్లలో ఒక్క స్థానం మినహా అన్ని స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగురవేసిందని ఆమె గుర్తు చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ప్రతి కార్యకర్త తీవ్రంగా కృషి చేసి ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డిని గెలిపించి పార్లమెంట్ పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా శ్రేయ లక్ష్యంగా పనిచేసే వెంకట్ రామ్ రెడ్డి మన ఎంపీ అభ్యర్థిగా నిలబడడం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని ఆమె వెల్లడించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కి జిల్లా కలెక్టర్ గా అపారమైన అనుభవం ఉందని ప్రజా సేవ చేయాలన్న ఏకైక సంకల్పంతో ఆయన కలెక్టర్ పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చారని, అలాంటి వ్యక్తిని ఎంపీగా గెలిపించాల్సిన ఆవశ్యకత మనందరిపై ఉందని ముఖ్య కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపి ఎన్నికల పాపన్నపేట మండల కో ఆర్డినేటర్ మెదక్ మాజీ ఎంఎల్ఏ పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బిఆర్‌యస్ నాయకులు సోములు, గడీల శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ మండల ఇంచార్జి గోసుల శ్రీనివాస్ యాదవ్, ఏడుపాయల దేవస్థానం చైర్మన్ బాలగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కుమ్మరి జగన్ స్థానిక సర్పంచ్ ఎర్రుపుల దాసయ్య, ఎంపీటీసీ జ్యోతి సాయిలు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేశం, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచిలు, ప్రస్తుత ఎంపీటీసీలు 40 గ్రామాల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ

### పార్టీని వీడిన నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుమూల మదన్ రెడ్డి, గజ్వేల్ నేత ఎలక్షన్ రెడ్డి



**ప్రజాపక్షం/నర్సాపూర్ మెదక్:** మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమానంతరావు, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, నర్సాపూర్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, గజ్వేల్ నియోజికవర్గ ఇంచార్జ్ నర్సారెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నేతృత్వంలో ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి సమక్షంలో కాంగ్రెస్ లోకి మదన్ రెడ్డి, గజ్వేల్ నేత ఎలక్షన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి, ఎలక్షన్ రెడ్డిలకు కండువ కప్పిన ఏఐసిసి సెక్రెటరీ రోహిత్ చౌదరి, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి గులాబీ పార్టీ బాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు అత్యంత సన్నిహితుడైన నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ సీనియర్ నేత చిలుముల మదన్ రెడ్డి ఆ పార్టీని వీడారు. సోమవారం భారీ అనుచర ఘనంతో కలిసి మదన్ రెడ్డి గాంధీభవన్ కు చేరుకున్నారు. గాంధీభవన్ వెలుపల నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి రోహిత్ చౌదరి కండువ కప్పి మదన్ రెడ్డిని, ఎలక్షన్ రెడ్డి లను పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో ఈ ఎంపీ ఎన్నికల వేళ మెదక్ పార్లమెంటు పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి ఊహించని విధంగా గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఐదు పర్యాయాలు నర్సాపూర్ శాసనసభ్యులుగా ఎన్నికైన మదన్ రెడ్డికి మెదక్ జిల్లాలో పట్టున్న లీడర్గా పేరుంది. ఈ పార్లమెంటు ఎన్నికలవేళ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరడంతో ఆ పార్టీకి కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. ఇదిలాఉండగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తరపున నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి దాదాపు 2వేల మంది నాయకులు, కార్యకర్తలు కూడా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల సుహాసిన్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, పార్టీ నాయకులు, శేష సాయి రెడ్డి పాల్గొన్నారు.

# మతోన్మాద పార్టీలను ఓడించి వామపక్ష లౌకిక శక్తులను గెలిపించండి




**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాగైనా గెలుపు సాధించాలని ఓట్ల కోసం సీట్ల కోసం బిజెపి ప్రజలకు మతం రంగు పులుముతోందని సిపిఎం పార్టీ రాష్ట్ర, కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి ఎస్ వీరయ్య అన్నారు. సోమవారం మండలంలోని పస్రా గ్రామంలో పిఎస్ఆర్ గార్డెన్స్‌లో సిపిఎం పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశం జిల్లా నాయకులు పొదిళ్ల చిట్టిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ వీరయ్య హాజరై మాట్లాడారు. గత పది సంవత్సరాల భారతదేశంలో పరిపాలించిన బిజెపి ఈ సారి అధికారంలోకి రాలేమని గుబులుతో భయంతో నీతికి, న్యాయానికి తిలోదకాలు ఇచ్చి అధికారమే పరమావధిగా ఇతర పార్టీలను నాయకులను అణగదొక్కుతూ జైలు పాలు చేస్తూ ఈడి దాడులతో ఉక్కిరి బిక్కిరి చేస్తూ అక్రమ నీతిని చాటుకుంటుందని అన్నారు. రైతుల సంక్షేమాన్ని గిట్టుబాటు ధరను పట్టించుకోని ప్రభుత్వం పూర్తి స్థాయిలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ పెట్టుబడిదారి వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు సిద్ధపడి రైతులను కూలీలుగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. గతంలో దొంగ వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చిన బిజెపి ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పినట్లే ఈసారి కూడా ఎన్నికలలో రైతులు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, జిల్లా నాయకులు బి రెడ్డి సాంబశివ, సిఐటియూ రాష్ట్ర కమిటీ సభ్యులు రత్నం రాజేందర్, సిఐటియూ జిల్లా కార్యదర్శి ఎండి దావూద్, ఏటూరునాగారం కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు మండలాల కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్గా రవీందర్



**ప్రజాపక్షం/కమలాపూర్ :** హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన టిపిసిసి ఓబిసి కో ఆర్డినేటర్ తవుటం రవీందర్ ని ఓబిసి డిపార్ట్‌మెంట్ నుండి కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్గా నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్, బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తవుటం రవీందర్ మాట్లాడుతూ.... గత 35 సంవత్సరాల నుండి పార్టీని విడవకుండా కాంగ్రెస్ పార్టీలో ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్, రాష్ట్ర కాంగ్రెస్ లో వివిధ హోదాలలో నిరంతరం క్రియాశీలకంగా పనిచేస్తున్న నాకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర రవాణా, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ కరీంనగర్ పార్లమెంట్ పరిధీలో నాకు అప్పగించిన బాధ్యతను నెరవేర్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల మండలంలోని కాంగ్రెస్ నాయకులు, అధికారులు అభినందనలు తెలిపారు.

# నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** సమస్య ఏదైనా ప్రజలు నిర్భయంగా పిర్యాదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ప్రజాదివాస్ కార్యక్రమంలో 11 మంది బాధితుల నుంచి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, చట్ట పరిధిలోని సమస్యలను పరిష్కరించడానికి పోలీసు శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదు చేయాలని, ఆయా సమస్యలపై చట్ట పరంగా తగిన చర్యలు ఉంటాయని ఎస్పీ పేర్కొన్నారు..



# సుధీర్ కుమర్‌ను అభినందించిన చల్లా



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** వరంగల్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారపెల్లి సుధీర్ కుమార్‌ను బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రకటించిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం సుధీర్ కుమార్‌ను కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర ప్రమోద్, చిర్ర రాజేష్, చిర్ర సుమన్, తేలుకుంట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమికి పూర్తి ఏర్పాటు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** రామ కళ్యాణ వేడుకలకు సకల సౌకర్యాలు కల్పించామని ఉత్సవ కమిటీ వెల్లడించారు. సోమవారం మండలం లోని ఇల్లంద గ్రామంలోని అడప కనకయ్య కళ ప్రాంగణం లో తొమ్మిది రోజుల పాటు జరిగే శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ పూర్తి ఏర్పాటు చేశామని వెల్లడించారు. గత 50 సంవత్సరాల నుంచి ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలు 50 వసంతాల స్వర్ణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అని ఏర్పాట్లు పూర్తి చేశారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ నవరాత్రి ఉత్సవాలకు ఈ సంవత్సరం సురభి కళాకారులచే నాటిక ప్రదర్శనలు శ్రీ కృష్ణ లీలలు, పాతాళ భైరవి, భక్త ప్రహ్లాద, లవకుశ, వంటి నాటకాల తో పాటు భరత నాట్యం కూచిపూడి ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు అలాగే శ్రీ సీతా రామాంజనేయ స్వామి కలిగిన జ్యూట్ బ్యాగులు ప్రతి కుటుంబానికి అందించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. గోటి వేళ్ళతో తో తీసిన బియ్యాన్ని స్వామి కల్యాణ మహోత్సవం లో తలంబ్రాలు పట్టువస్త్రలు సమర్పించనున్నారు. ఈ సందర్భంగా పలువురు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మోడెమ్ కుమారస్వామి, అనుమాస ప్రేమ్ ప్రసాద్, చీపురు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఆయిల్‌ఫామ్ పంట వల్ల అధిక లాభాలు పొందొచ్చని రైతులు పంటసాగుకు ముందుకు రావాలని ఏడీఏ వినోద్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ముత్తారం గ్రామ పాటిమీది తండా సమీపంలో గల పుస్కూరి అనంతరావు ఆయిల్ ఫామ్ పంట మొదటిసారిగా హార్వెస్టర్ గెలల కోత కోసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా హార్టికల్చర్ అధికారి లతా, జిల్లా వ్యవసాయాధికారి వినోద్‌కుమార్, జిల్లా ఆయిల్ ఫెడ్ అధికారులు, ఆయిల్ ఫెడ్ సంస్థ అధికారులు ఆయిల్ ఫామ్ పంటను సందర్శించి పంట పక్వ దశలను రైతులకు చూపించి పంట సాగు మెలకువలను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్తినేని వెంకటేష్, చింతం సరిత కుమారి, ఆయిల్‌ఫెడ్ సంస్థ ఫీల్డ్ ఆఫీసర్స్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనతోనే సమసమాజం

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** దేశంలో అన్ని వర్గాలకు సమ న్యాయం చేసే ప్రయత్నంలో తన జీవితాన్నే త్యాగంచేసిన అంబేద్కర్ ఆశయ సాధనతోనే సమసమాజం సాధ్యమవుతుందని ఆల్ ఇండియా ఒబిసి జేఏసి చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా వరంగల్ ఎంజీఎం నుండి హన్మకొండలోని అంబేద్కర్‌విగ్రహం వరకు ఐదు కిలోమీటర్లు సాగిన భీమ్ యాత్రలో వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఒబిసి జేఏసి చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ సమాజంలో అణిచివేయబడిన వర్గాలకు న్యాయం చేయాలని రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లను కల్పించి అంబేద్కర్ అందరి వాడయ్యారని అన్నారు. ఎస్సీ,ఎస్టీలతో పాటు మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఎంతో కృషి చేశారని, కానీ అప్పటి పాలకులు ఆయనకు అడ్డుపడ్డారని, దానికి నిరసనగా మంత్రి పదవికి సుతం అంబేద్కర్ రాజీనామా చేశారని అన్నారు.నేడు జనాభాలో 60 శాతం ఉన్న ఒబీసీలు సరైన రిజర్వేషన్లు పొందక అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విముక్త చిరుతల కక్షి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షులు మచ్చ దేవేందర్, ఆల్ ఇండియా ఒబిసి జేఏసి వైస్ చైర్మన్ పటేల్ వనజ,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామక్రిష్ణ, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, న్యాయవాదులు నిమ్మాని శేఖర్ రావు, కూనూరు రంజిత్ గౌడ్, విష్ణువర్దన్, సుందర్ రామ్, జే.స్వామి,కలకోటి మహేందర్, వివిధ సంఘాల నాయకులు సింగారపు అరుణ, మన్నె బాబు రావు, శంకర్ నారాయణ,మర్రి ప్రభాకర్, దొమ్మాటి ప్రవీణ్, కన్నం సునిల్, రాజు, ఎల్లన్న, వల్లాల జగన్, తాడిశెట్టి క్రాంతి కుమార్, కార్తీక్, రాజేశ్వర్ రావు,ధనలక్ష్మి, పద్మజ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** వేసవికాలం దృష్ట్యా ఉపాధి హామీ కూలీలు తగు జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా తాగునీరు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఇంకా ఏమైనా పనులు అసంపూర్తి ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని, జీరో ఎన్రోల్మెంటు పాఠశాలల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ విజయలక్ష్మి, సూపరింటెండెంట్ సునీల్‌కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, శివకుమార్, సుమలత, హరిత, హేమలత, కల్పన, సంతోష్, శ్రీనివాస్, ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీల సంఖ్యని పెంచాలి

**ప్రజాపక్షం/సంగెం:** ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని డీఆర్‌డీఓ కౌసల్యదేవి అన్నారు. సోమవారం మండలంలోని గవిచర్ల, సంగెం గ్రామాల్లో ఉపాధి హామీ పనులను, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కమిటీ చేపట్టిన పనులను పరిశీలించారు. గవిచర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చేపట్టే పనులను సంబంధిత శాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేయాలన్నారు. పాఠశాలల్లో వర్షకాలంలో నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలని, అవసరమైతే వంపు ఉన్న ప్రదేశాల్లో మొరం పోయించాలని ఇన్‌ఛార్జి ఏపీఓ గణేష్‌కు సూచించింది. ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశాల్లో గ్రీన్ టెంట్లు, మంచినీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్ అప్‌డేట్, వెయిటింగ్ మిషన్, సరిపడా టార్పాలిన్లు, వడదెబ్బ తగలకుండా రైతులకు టెంట్, మంచినీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్యాడి నిర్వాహకులు తాలు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆమె వెంట ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ కొమురయ్య, ఏపీఎం కిషన్, ఈసీ గణేష్, పంచాయతీ కార్యదర్శులు రవీందర్, కిరణ్, వాజిద్‌తోపాటు పాల్గొన్నారు.



# నాలాల్లో డీ సిల్టింగ్ ప్రక్రియ చేపట్టండి

**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ :** నాలాల్లో డీ సిల్టింగ్ ప్రక్రియ చేపట్టి వేగవంతం గా పూర్తి చేయాలనీ బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా సోమవారం నగర పరిధి లోని పద్మాక్షి కాలనీ రోడ్ శ్యాయంపేట బొంది వాగు నాలా రైల్వే ట్రాక్ అవతలి వైపు గల ప్రాంతం మేదరి వాడ రైల్వే ట్రాక్ వెంట్స్ ప్రాంతం కీర్తి బార్ ఏరియా శాకరాసి కుంట జన్మభూమి జంక్షన్ మైసయ్య నగర్ శివ నగర్ స్మశాన వాటిక ప్రాంతాల్లో కమీషనర్ పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భం గా పద్మాక్షి కాలనీ శాయం పేట వద్ద కాంట్రాక్టర్ నిలిపివేసిన స్మార్ట్ సిటీ రోడ్డు పనుల ను పరిశీలించిన కమీషనర్ వెంటనే అట్టి పనులను కొనసాగించేలా చూడాలని ఎస్ ఈ నీ ఆదేశించారు. అనంతరం వరంగల్ నగర పరిధి బొంది వాగు నాలా ను పరిశీలించి వరద ప్రభావం వల్ల ఎదురయ్యే సమస్యలను అధికారులను అడిగి తెలుసుకొని డీ సిల్టింగ్ ప్రక్రియ ప్రారంభించి నీటి ప్రవాహంనకు అడ్డంకులు లేకుండా చూడాలని, కీర్తి బార్ నుండి గవిచర్ల క్రాస్ రోడ్డు వరకు సుమారు 3 కిలో మీటర్ ల మేర నిర్మిస్తున్న స్మార్ట్ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలనీ అన్నారు. జన్మ భూమి జంక్షన్ సమీపం లో డ్రైన్ ను పరిశీలించిన కమీషనర్ డ్రైన్ లో పేరుకు పోయిన చెత్త ను తొలగించాలని సిఎంహెచ్‌ఓను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం అయ్యే నాటికి నాలాల్లో డీ సిల్టింగ్ ప్రక్రియ పూర్తి చేసి వరద ప్రభావానికి లోనుకాకుండా నీరు సాఫీగా వెళ్లి పోయేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ ఓ డా॥ రాజేష్, ఈఈ శ్రీనివాస్, డిఈలు రవి, కిరణ్, రంగారావు, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, ఏఈలు సతీష్ హాబీబ్ మొజామిల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి పాల్గొన్నారు.



# సీతంపేటలో చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సహాయ సహకారాలతో బాలవికాస స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని సీతంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి హరిత అన్నారు. సోమవారం బాలవికాస ఆధ్వర్యంలో మండలంలోని సీతంపేట గ్రామంలో ఉన్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు మేక రాజిరెడ్డి ఆర్థికసాయంతో చలివేంద్రాన్ని ఏర్పాటుచేయగా కార్యదర్శి హరిత హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాటసారులకు, ప్రయాణికులకు, ఆటో డ్రైవర్లకు, ఉపాధి హామీ కూలీలకు, గ్రామస్థులకు దాహార్తి తీర్చడం కోసం చలివేంద్రం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి మండల బాలవికాస కోఆర్డినేటర్లు అలువాల శోభ, జనగాని రూప, ఆశాలు నద్దునూరి రజిత, రమ, ఆటో డ్రైవర్ నాంపల్లి సమ్మయ్య, నారాయణ, లక్ష్మణ్, కుమార్, బాలవికాస మహిళా గ్రూపు సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30వరకు శ్రీ గోవింద రాజస్వామి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్ :** వరంగల్ నగరంలోని చారిత్రక ప్రసిద్ధి గాంచిన శ్రీ గోవిందరాజుల దేవస్థానం లో శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 13 నుంచి 30 వరకు జరగనున్నాయని తెలంగాణ రాష్ట్ర అర్చకుల సంఘం అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో గోడ పత్రిక ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ, వరంగల్ నగరంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన గోవిందరాజుల స్వామి దేవస్థానం గత ప్రభుత్వంలో నామమాత్రంగా అభివృద్ధికి నోచుకుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక మంత్రి కొండ సురేఖ సహకారంతో ఆలయం అభివృద్ధి జరిగేందుకు సహకరించాలని ఆయన కోరారు. గోవిందరాజుల బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పోలీస్‌స్టేషన్లో రాజకీయనేత డాన్స్‌ఘటనపై ఎస్పీ కిరణ్‌ఖరే విచారణ

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఉదయం ఓ రాజకీయ పార్టీ నేత డాన్స్ చేసిన ఘటనలో పోలీస్ స్టేషన్ ఇంచార్జిగా ఉండి, విధి నిర్వహణలో అలసత్వం విధుల్లో నిర్లక్ష్యం వహించిన హెడ్ కానిస్టేబుల్ సోయం శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఈ ఘటనలో మహాదేవ్ పూర్ ఎస్‌హెచ్ఓ ప్రసాద్ ను మహాదేవ్పూర్ పిఎస్ నుండి విఆర్ (వెకెన్సీ రిజర్వు) కు బదిలీ చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఎస్పీ, ప్రజల కోసం పనిచేయాల్సిన పోలీసులు తప్పు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం వహించొద్దని అన్నారు. ప్రజల్లో పోలీసు శాఖపై ప్రతిష్ట పెంచే విధంగా పనితీరు ఉండాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.



## అక్రమంగా పశువుల రవాణా



ప్రజాపక్షం/ఏటూరు నాగారం: ఏటూరు నాగారం మండల కేంద్రంలోని మంగపేట జాతీయ రహదారి క్రాస్ వద్ద సోమవారం తెల్లవారుజామున హెడ్ కానిస్టేబుల్ రమేష్ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా అశోక లేలాండ్ వాహనంలో అక్రమంగా ఒకదానిపై ఒకటి నాలుగు ఎద్దులు, రెండు లేగలను ఇలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కోదాడ అంగడికి విక్రయించడానికి తరలిస్తుండగా పట్టుకున్నారు. ట్రాలీ డ్రైవర్ ఎస్ కే రహీముల్లా, పశువుల ఓనర్ నరేష్, అను ఇద్దరు వ్యక్తులపై ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేయడంపై స్వీప్ అవగాహన కార్యక్రమాలు



ప్రజాపక్షం/మహబూబాబాద్: జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రాంతాలలో ఓటర్ అవగాహన కార్యక్రమాలను, స్వీప్ నోడల్ అధికారి జినుగు, మరియన్న ఆధ్వర్యం లో మున్సిపాలిటీ కార్యాలయం నందు ఓటు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యత పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి ప్రలోభాలు లొంగకుండా ఓటు వేయడం, ప్రజాహిత ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటును వేయడం అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగస్వామైనా ప్రతి అంశాన్ని ఓటరు కు అవగాహన చేస్తూ ఓటు హక్కుని సద్వినియోగం చేసే దిశగా ప్రజలకు అవగాహన చేయడంలో భాగంగానే మార్కెట్, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ తదితర ప్రాంతాల్లో సమాచార పౌర సంబంధాల శాఖ వారి సాంస్కృతిక కళా బృందాలతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం రవీందర్ గౌడ్, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

## బిజెపితో దేశం అభివృద్ధి

ప్రజాపక్షం/అల్లాదుర్గం: బిజెపి పార్టీ తోనే దేశానికి శ్రీరామరక్ష అని జిల్లా నాయకులు బ్రహ్మం, మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి, నాయకులు కాలరాములు. అన్నారు. సోమవారం అల్లాదుర్గంలో పదో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, పేద ప్రజల సంక్షేమం కోసం మోడీ నిరంతరం కృషి చేస్తున్నాడని మళ్లీ మూడోసారి బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని వారు గుర్తు చేశారు ప్రజల కోరికైనా, రామ మందిర నిర్మాణం, 370 రద్దు చేసిన మోడీ తోనే దేశ అభివృద్ధిని ప్రజలు బిజెపి పార్టీని గెలిపించి ఆదరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాయిల్ గౌడ్, నాయకులు గోపాల్, రవి , మిద్దె బేతాయ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కలిగించాలి

ప్రజాపక్షం/రాయపర్తి: విద్యార్థులు పరీక్షల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా డిసిఇజి సెక్రెటరీ గారె కృష్ణమూర్తి అన్నారు.విద్యాశాఖ అధికారి డి.వాసంతి ఆదేశాలకు మేరకు సోమవారం మండల కేంద్రంలోని పిఎస్ రాయపర్తి పాఠశాలను, మహాత్మా ప్రైవేట్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించబడుతున్న సమ్మెటు అసెస్మెంట్2 పరీక్షలను విద్యార్థులు రాస్తున్నటువంటి క్రమంలో వివిధ తరగతుల విద్యార్థుల పరీక్షా నిర్వహణను పర్యవేక్షించి వారికి తగిన సూచనలు చేశారు. విద్యార్థులు ప్రశ్నాపత్రాన్ని మొదటి 15 నిమిషంలో క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోవాలని సూచించారు. జవాబు పత్రాలను వాల్యుయేట్ చేసే ఉపాధ్యాయులకు అర్థమయ్యే విధంగా జవాబులు రాయాలని సూచించారు. పరీక్షలకు ఆందోళన చెందకుండా భయం లేకుండా క్షుణ్ణంగా ఇచ్చినటువంటి ప్రశ్నకు జవాబులు సరి అయిన విధంగా ఇచ్చిన సమయంలో పూర్తి చేయుటకు ప్రయత్నం చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థికి పరీక్షల పట్ల అవగాహన ఉండే విధంగా నిర్వహించినట్లయితే భవిష్యత్తులో వాళ్ళు రాయబోయేటువంటి పబ్లిక్ పరీక్షలకు సరియైన శిక్షణ ఇచ్చినట్లుగా ఉంటుందని ఉపాధ్యాయులకు సూచించారు. రోజువారి సమ్మేటివ్ పరీక్షలను విధిగా పర్యవేక్షించి విద్యార్థులకు తగిన సూచనలు చేయాలని కోరారు. తరగతుల వారి జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థులకు ఫలితాలు వెల్లడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక పద్మావతి,



ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు జి.సునీత, ఎస్ విబి శర్మ, ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యాయులు సీఆర్పి స్వర్ణలత పాల్గొన్నారు.

## వరంగల్ ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కుందూరు పల్లి లోని ఏఎస్ఆర్ గార్డెన్ లో వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య హాజరవుతున్నారని, వరంగల్ పార్లమెంట్ ఎన్నికల బాధ్యులు, పరకాల నియోజ కవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి లోని మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకర్గాల శాసనసభ్యులు కూడా హాజరవు తున్నారని పేర్కొన్నారు. అదే విధంగా పలువురు జాతీయ, రాష్ట్ర నేతలు కూడా రానున్నారని తెలిపారు. కావున, ఈ సమావేశానికి నియోజకవర్గం లోని ప్రతీ గ్రామం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జీఎస్సార్ పిలుపునిచ్చారు.




## దేశ ప్రయోజనాల దృష్ట్యా బిజెపిని గెలిపించాలి



ప్రజాపక్షం/జహీరాబాద్: 2024 లోకసభ ఎన్నికల్లో భాగంగా సోమవారం నాడు ఉదయం సంగారెడ్డి జిల్లా శాసనసభ పరిధి పట్టణంలోని చెన్నారెడ్డి నగర్, రాయల్ గ్రీన్ సిటీ నుండి బీజేపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షులు అలె భాస్కర్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓబీసీ మాజీ అధ్యక్షుడు అలె భాస్కర్ రాజ్ మాట్లాడుతూ దేశం విస్తృత ప్రయోజనాల దృష్ట్యా మరోసారి బీజేపీ పార్టీని గెలిపించి మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని, జహీరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంజయ్ ఘనాటి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార సహ కార్యదర్శి సుధీర్ బండారి, అసంబ్లీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మఠం విశ్వనాథ్ స్వామి, ప్రదాన కార్యదర్శులు పాలింకర్ సంతోష్, రాఘవేంద్ర నాయక్, శ్రీనివాసగౌడ్,జిల్లా నాయకులు ప్రొద్దుటూరి శ్రీనివాస్ గుప్తా, అల్లాడి బకయ్య గుప్తా, అప్పం శ్రావణ్, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ సురేష్ పూరి, ఉప్పాల శ్రీకాంత్, సోమా అనిల్, ఈప్టి చందు, వేణు ఖడకే, సబనే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్టేషన్‌లో ప్రజా ప్రతినిధి భర్త డ్యాన్స్



ప్రజాపక్షం/మహాదేవపూర్: మండలకేంద్రంలోని పోలీస్టేషన్‌లో మహాదేవపూర్ జడ్పీటీసీ గుడాల అరుణ భర్త గుడాల శ్రీనివాస్ డ్యాన్స్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.సోమవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లి తిరిగి వస్తూ పోలీస్టేషన్ కు వెళ్లిన శ్రీనివాస్ అక్కడే ఉన్న పోలీసు సిబ్బంది ని పలకరించాడు.దీంతో మీరు చాలా బాగా డ్యాన్స్ చేస్తారంటూ పోలీసు సిబ్బంది ఎంకరేజ్ చేయడంతో ఆయనలో ఉన్న డ్యాన్సర్ బయటకి వచ్చాడు దీంతో ఉత్సాహంగా స్టెప్పులు వేసిన శ్రీనివాస్‌కు వంతపాడుతూ నాగార్జున నటించిన నేనున్నాను సినిమాలోని మన్మధుడా పాటను ఫోన్‌లో ప్లే చేయడంతో శ్రీనివాస్ డ్యాన్స్ చేసాడు.ఆయనను ఎంకరేజ్ చేసి వీడియో తీసారు.వీడియో కాస్త బయటకు వచ్చి సోషల మీడియాలో వైరల్ అయింది.ఈ ఘటనపై పోలీస్ శాఖ తీవ్రంగా స్పందించినట్లు తెలిసింది. శాతి భద్రతలకు విఘాతం కలగకుండా చూస్తూ ఆపద సమయంలో ప్రజలను కాపాడేందుకు మేమున్నామంటూ కొండంత భరోసా కల్పించాల్సిన సిబ్బంది ఇలాంటి వాటిని సమర్థిస్తూ విధులకు విఘాతం కల్గిస్తున్నారంటూ పోలీసులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

*** ఒత్తిడికి గురి కాకుండా అనారోగ్య సమస్యలు తలెత్తకూడదనే భావన***

ఒత్తిడికి గురి కాకుండా అనారోగ్య సమస్యలు తలెత్తకూడదనే భావనతోనే వారికి వివరించడానికి చేసిన ప్రయత్నం మాత్రమేనంటూ గుడాల శ్రీనివాస సోషల్ మీడియా ద్వారా వివరించారు.ప్రతీ రోజు వాకింగ్ వెళ్లానని రోజులాగే ఈరోజు వెళ్లి వస్తూ పోలీస్టేషన్ కు వెళ్లానని పోలీసులు విధి నిర్వహణలో త్తిడికి గురౌతారనే భావనతో వారిని యోగా చేసి మానసికోల్లాసం కలిగించే దిశగా ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా ఇలా చేసానని తెలిపారు.కావలనే కొంతమంది దీనిని దుష్ప్రచారం చేస్తున్నారు.

## బలరామ్ నాయక్ ను అధిక మెజార్టీతో గెలిపించాలి

ప్రజాపక్షం/ఏటూరునాగారం: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతన నూతనంగా ఎన్నికైన పార్లమెంటు ఇంచార్జిలతో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం, మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మైనార్టీ అధ్యక్షులు ఎండి అయూబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, సూచనల మేర కుసమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జిలుగా ఎంపికైన గుడ్ల దేవేందర్, అయూబ్, గుమ్మడి సోమయ్యలను శాలువా లతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే మన లక్ష్యంగా పని చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే కేంద్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, పేద ప్రజలందరికీ ఇల్లు కట్టిస్తానని గత ఎన్నికలలో బిజెపి చెప్పి మాట తప్పింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేశాం. పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, వావిలాల చిన్న ఎల్లయ్య, అ సులే మాన్, శ్రీనివాస్,, ఎండి గౌస్, హనుమంతు, మధు బాబు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: మండల పరిధిలోని వెంకటాపూర్( పిటి) గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో తీవ్రగాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఇంద్రసేనారెడ్డి,ఎంపిటిసి కిరణ్‌గౌడ్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట నుండి పోస్టుకార్డుతో వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టిన అన్నదాతలు

**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి:** తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట నియోజక వర్గం రైతులు పోస్టుకార్డు ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిను హామీలు అమలు చేయాలని మార్కెట్ యార్డులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. నియోజక వర్గం పరిధిలోని



పత్తి మార్కెట్ యార్డు, సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్, చిన్నకోడురు మండలం మార్కెట్‌యార్డులు రైతులు స్వచ్ఛందంగా సిఎం రేవంత్‌రెడ్డికి పోస్టార్డు ద్వారా ఉత్తరాలు రాసి ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవటంతో రైతులు ఆవేదన చెందారు. పోస్టుకార్డు ఉద్యమం ద్వార తమ ఆవేదనను సిఎం రేవంత్‌కు పంపారు. కాంగ్రెస్ నాయకులు రైతులకు ఇచ్చిన హామీలు వరిధాన్యానికి ఇస్తానన్న బోనస్ రూ. 500, రైతు భరోసా కింద 10 వేలకు బదులుగా 15 వేలు, రైతు కూలీలకు ఇస్తానన్న 12000, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు బీమా, వర్షాలు కురవక ఎండిపోయిన పంటలకు 25 వేల నష్టపరిహారం సత్వరమే అమలు చేసి అన్నదాతలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులు రాసి తన ఆవేదన వెలిబుచ్చారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే వచ్చె పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో



ద్వార గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. సిద్దిపేట నియోజక వర్గంలోని నంగునూర్ మండలం సిద్దన్నపేట, నారాయణరావుపేట, చిన్నకోడూరు, రూరల్, అర్బన్ మండలాల రైతులు వేలాది మంది రైతులు కాంగ్రెస్ నాయకులు రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి వేలాది పోస్టుకార్డులు రాసి పంపించి.. వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.

## మధుప్రియ పాటను ఆవిష్కరించిన మంత్రి దామోదర రాజనరసంహా



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** గాయిని మదు ప్రీయ అన్న కోసం చెల్లలు పాడిన పాటను ,ఎంపి అభ్యర్థి నీలం మధు పాటను మంత్రి దామోదర్ రాజనర్సింహ చిట్కుల్ లోని ఎంపి అభ్యర్థి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. సోమవారం చిట్కుల్ లోని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ క్యాంపు కార్యాలయానికి మంత్రి దామోదర్ రాజనర్సింమ విచ్చేశారు. ఈ సందర్బంగా మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ గాయిని మధు ప్రియతో కలిసి పాటను ఆవిష్కరించారు. అనంతరం పాట వీడియోను మంత్రి తిలకించారు.

## ఈ నెల 25 నుండి ఓపెన్ పదవ తరగతి ఇంటర్ పరీక్షలు



**సంగారెడ్డి ప్రతినిధిః** ఈ నెల 25వ తేది నుండి జరగనున్న ఓపెన్ పదవ తరగతి ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేవ మందిరంలో విద్యాశాఖ అధికారులతో ఓపెన్ ,ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేవం నిర్వహించారు. ఈ సందర్బంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 25 నుండి వచ్చే నెల రెండవ తేది వరకు థీయరీ పరీక్షలు వచ్చే నెల మూడో తేది నుండి పదవ తేది వకు ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ నిర్వహింనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని ఓపెన్ 10వ తరగతి ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పదవ తరగతిలో 2388 మంది విద్యార్థులు ,ఇంటర్ పరిక్షలకు 4297 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆయా మండలాలోని ఓపెన్ 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఆయా మండలాల ఎమ్మార్వోలు విధిగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అసెంబ్లి నియోజకవర్గాల వారీగా ప్లైయింగ్ స్క్వాడ్ ,సెట్టింగ్స్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు అదనపు విధులు నిర్వహించాలన్నారు. ఓపెన్ పరీక్షలకు పెద్దలు ,గర్భిణీ స్త్రీలు చంటి పిల్లల తల్లులు వికలాంగులకు హాజరవుతారన్నారు. వారికి గ్రౌండ్ ఫ్లోర్ లోనే పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగునీటి వసతి టెంట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలు ప్రతి రోజు ఒక రోజు ఉదయం 9.30 నుంచి 12.30 వరకు మద్యాహ్నం రెండున్నర గంటల నుంచి ఐదు గంటల వరకు జరనున్నట్లు విద్యాశాఖ అదికారులు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఓపెన్ 10 వ తరగతి ,ఇంటర్ ,పరీక్షలు అదికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అవగాహన లేకుండ మాట్లాడితే సహించేది లేదు

**ప్రజాపక్షం/సిద్దిపేటప్రతినిధి:** సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి బిఆర్ఎస్ నేత కత్తికార్తిక,మాజీ మంత్రి హరీష్‌రావును విమర్శించే నైతిక హక్కు లేదని సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి హరీష్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ



మహిళ అయి ఉండి సాటి మహిళ వ్యక్తిగతంగా విమర్శించటం, మేకప్ గురించి మాట్లాడటం మూర్కత్వమని మండిపడ్డారు. దుబ్బాకలో జరిగిన మీడియా సమావేశంలో తమ పార్టీ నాయకులు కత్తి కార్తిక, మాజీ మంత్రి హరీష్‌రావుపై కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నట్లు తెలిపారు. మసిళకు ఇస్తానని 2500 రూపాయలు, విద్యార్దినీలకు స్కూటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముద్దం లక్ష్మి అవగాహన లేకుండ మాట్లాడటం మానుకోవాలని, మరోసారి విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ మీడియా సమావేశంలో బిఆర్ఎస్ మహిళ విభాగం నాయకులు నర్సమ్మ, సువర్ణ లక్ష్మి ,సునిత, నాగవ్వపాల్గొన్నారు.

## రైతులు కనీసమద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించాలి

**ప్రజాపక్షం/మల్హర్ :** యాసంగి ధాన్యం కనీస మద్దతు ధరకు విక్రయించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. సోమవారం మల్హర్ మండలంలోని వల్లెంకుంట, మల్లారం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎఫ్ఏక్యూ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం విక్రయించొద్దని సూచించారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకుప జిల్లా వ్యాప్తంగా 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ రకా



నికి 2183 రూపాయలు మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. నిర్ణయించిన కనీస మద్దుతు దరకంటే తక్కువకు దళారులు ఎవరైనా కొలుగోలు చేస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం విక్రయాలకు వచ్చునపుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్తలు అవసరం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః** అగ్ని ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్తలు అవసరమని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకుని అగ్ని మాపక సేవల శాఖ ఆద్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ,గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తతో కూడిన ముందు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరమం ఎంతైన ఉందని సూచించారు. విపత్తుల గోదాములలో ఫాపింగ్ మాలలలో పాఠశాలలోన సినిమా థియేటర్లలో ,ఆసుపత్రులలో తదితర ప్రదేవాలలో ప్రమాదాలు జరగకుండా యజమానులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 14



నుంచి 20వ తేది వరకు వారం రోజుల పాటు అగ్ని మాపక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు అగ్ని మాపక శాఖ అదికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ మనోజ్, జిల్లా అగ్ని మాపకఅధికారి శ్రీనివాస్ ఎడిఎఫ్ ఓ సుధాకర్ ,సిఐ శ్రీకాంత్ రెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి వేడుకల కరపత్రాల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/తొర్రూరుః** ఈనెల 17న నిర్వహించనున్న శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా శ్రీ సీతారామ కళ్యాణ వేడుక మహోత్సవాన్ని తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను చేశారు. సోమవారం ఏర్పాట్లను చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ఆద్వర్యంలో పరిశీలించారు. బుధవారం ఉదయం 6.30 గంటలకు ప్రాతఃకాల పూజ, ఉదయం 9 గంటలకు రామ మందిరం నుండి మంగళ వాయిద్యాలతో శ్రీ సీతారామ చంద్రుల ఉత్సవ మూర్తులతో ఊరేగింపు బయలుదేరి ఉదయం 10 గంటలకు శివాలయం వద్ద ఎదురుకోలు, 11.45 గంటలకు పాటిమీద సీతారామ మందిర ప్రాంగణంలో అబ్జిత్ శుభలగ్న ముహూర్తాన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండు



గగా జరుగుతుందని, కావున భక్త జనులందరూ ఈకార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రుల కావాలని కోరారు. అనంతరం వేడుకల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో చాంబర్ కార్యవర్గం బోనగిరి శంకర్, చిదురాల శ్రీనివాస్, రేగూరి నర్సయ్య, తోట శ్రీనివాస్, లక్ష్మయ్య, వెంకన్న, చలువాది సత్యనారాయణ, పెరుమాండ్ల చక్రపాణి, ప్రతాపని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** ఎస్ఆర్ఎస్‌పి డిబిఎం 38 కెనాల్17 ఎల్ ఉప కాల్వ సిసి ,కల్వర్టు ధ్వంసంపై ఇరిగేషన్ నర్సంపేట డివిజన్ అధికారి ( డిఈ ) సంగాల రవి సోమవారం సందర్శించి పరీశీలించారు . వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని లెంకాలపల్లి శివారు కుమ్మరి మడుగు సమీపంలో దుగ్గొండి మండలంలోని గుడ్డెలుగులపల్లి గ్రామానికి చెందిన పేరం రాజు ,రాజయ్యలు ఎస్ఆర్ఎస్‌పి డిబిఎం 38 కెనాల్ 17 ఎల్ ఉపకాల్వ సిసి ,కల్వర్టు ద్వంసం చేసి కబ్జా చేసేందుకు ప్రయత్నం చేయడంతో ప్రజాపక్షంలో డిబిఎం 38 కెనాల్ ఉప కాల్వ సిసి ద్వంసం అనే శీర్షిక ప్రచురితం కావడంతో ఇరిగేషన్ శాఖ నర్సంపేట డివిజన్ అధికారి మండల ఎఈఈ పవిత్రతో కలిసి సందర్శించారు . ఈ సందర్బంగా డిఈ రవి



మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్థులను ఏవరు ద్వంసం , కబ్జా చేసేందుకు ప్రయత్నం చేసిన ఊరుకోమని కేసులు పెట్టి చర్యలు తీసుకుంటమని చెప్పారు .కెనాల్ ద్వంసనాకి పాల్పడిన పేరం రాజు ,రాజయ్యలతో పాటు ద్వంసనాకి ఉపయోగించిన టిఎస్ 24 ఈ 4110 గల జెసిబిపై కూడా ఆయాకట్టు రైతులతో కలిసి కేసు పెట్టినట్లు డిఈ రవి తెలిపారు . ఈ కార్యక్రమంలో రైతులు నానబోయిన కుమరస్వామి ,బత్తిని రవి ,నర్సయ్య రాజు పాల్గోన్నారు .

## ఆర్ఎంపి లు స్థాయికి మించి వైద్యం చేయరాదు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లాలోని పట్టణ, గ్రామాలలో ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు (ఆర్ ఎంపి) వారి స్థాయికి మించి వైద్యము చేయుచున్నట్లుగా అనేక ఆరోపణలు వస్తున్నాయని, వారు అందజేయు వైద్యము వలన అనేక మంది రోగులు వివిధ రకములగా అనారోగ్యం పాలై, కొన్ని చోట్ల రోగులు మృతిచెందినట్లుగా ఆరోపణలు చేయబడుతున్నాయని ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు పలు సూచనలు తప్పక పాటించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రథమ చికిత్స వైద్యముచేయు వ్యక్తులు తమ పేరు ముందు డాక్టర్ అని వ్రాసుకొనకూడదని, క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హోం, మెడికల్ సెంటర్ లేదా మరే ఇతరమైన పేర్లతో సూచిక బోర్డ్‌లను ప్రధర్శించరాదని స్వయముగా రోగనిర్ధారణ చేసి మందులు ఇచ్చుట



లేదా ఇంజెక్షన్లు చేయుట గాని చేయరాదని, అందువలన ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు పై సూచనలను పాటిస్తూ, ఏ విధమైన సూచనల ఉల్లంఘన చేయరాదని, ఎవరైనా ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు పై సూచనలను ఉల్లంగించిన ఎడల తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (రిజిస్ట్రేషన్ రెగ్యులేషన్) యాక్ట్ 2010(రూల్స్ 2011) ప్రకారం కఠినమైన చర్యలు తీసుకొనబడునని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.